రైతు బంధు సాయం వెంటనే అందించాలి

● మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట రూరల్, మే 31 : వానకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు బంధు సాయం వెంటనే అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. అలాగే రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు వికాస్ ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి ఏటా మార్కెట్‌లో నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు అనేక విధాలుగా నష్ట పోతున్నట్లు చెప్పారు. కల్తీల బెడద లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్స్ షాపులపై దాడులు నిర్వహించి నకిలీల బెడదను అరికట్టాలని కోరారు. ప్రభుత్వం అన్ని రకాల విత్తనాలు, పురుగుల మందులు సబ్సిడీ ధరలకే అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని, వెంటనే రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయాలని పేర్కొన్నారు.

పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు జి. నాగయ్య, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున్‌రెడ్డి, కొలిశెట్టి యాదగిరిరావు, శేఖర్‌రావు, మట్టిపెల్లి సైదులు, వెంకటేశ్వర్‌రావు, కోటగోపి, ఏక లక్ష్మి పాల్గొన్నారు.

ధూమపానం నివారణపై అవగాహన ర్యాలీ

వర్ధమానుకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న కామినేని వైద్య బృందం

నాగారం, మే 31 : మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి కామినేని దంత వైద్య శాల బృందం శుక్రవారం పబ్లిక్ హెల్త్ డెంటల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రామంలో ధూమపానం నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దుమపానం, పొగాకు వల్ల కలిగే దుష్ప్రయోజనాలను నాటక ప్రదర్శన ద్వారా గ్రామస్తులకు వివరించారు ఈ సందర్భంగా గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాధిక, నిత్యకృష్ణ, గణేశ్, చంద్రశేకర్, పంచాయతీ కార్యదర్శి జలగం అంబేద్కర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్యాపేట టౌన్ : పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరమని డాక్టర్ మామిడి నరేశ్ అన్నారు. అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి పొగాకు వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బయ్య నారాయణ, బయ్య దయాకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక జడ్పీ హెచ్ఎస్‌లో ధూమపాన నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్లకార్డ్‌లను ప్రదర్శించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మదు, జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు జిలకర రామస్వామి, ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణరెడ్డి, యూసుఫ్, చిత్రం విశ్వనాథ్, వీరారెడ్డి, యేసు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

● ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్ రూరల్, మే 31 : మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత వ్యవసాయ పనులు షూరు కానున్న నేపథ్యంలో రైతులకు విత్తనాలు కొరత లేకుండా చూడాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయకుండా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఇన్‌చార్జీ ఎంపీడీఓ లావణ్య, మండల వైద్యాధికారి పుష్పలత, ఏఓ స్వర్ణ, ఎంఈఓ సైదానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉత్సవాల్లో గంధం ఎత్తుకున్న ఎంపీపీ గోపాల్

గుండ్లపహాడ్ దర్గా ఉర్సు గంధోత్సవం

పాలకవీడు, మే 31 : మండలంలోని గుండ్లపహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గంధోత్సవంను ఘనంగా నిర్వహించినట్లు దర్గా కమిటీ సభ్యుడు సయ్యద్ ఉస్మాన్ బాషా తెలిపారు. ఎంపీపీ భూక్యా గోపాల్ గంధం ఎత్తుకొనగా అనంతరం అలింగాపురం, గుండ్లపహాడ్ గ్రామాల్లో గంధం ఊరేగింపు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం ముస్తఫా ఖాదర్‌వలీషా సమాదుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు వివరించారు. కార్యక్రమంలో దర్గా ముజావర్ సయ్యద్ హుస్సేన్, నాయకులు మాలోతు మోతీలాల్, నర్సింహారావు, సైదులు, కోటేశ్వర్‌రావు, పవన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి

గుడిపాటి గిరీష్‌చంద్ర S/o. గుడిపాటి అనురాధ, R/o. H.No.7-8-103 శ్రీనగర్ కాలనీ, పానగల్ రోడ్, నల్లగొండ టౌన్ మరియు జిల్లా, నాకు సంబంధించిన మిర్యాలగూడ టౌన్‌లోని శాంతినగర్ యందుగల ఇంటి నెం.14-104/4, డాక్యుమెంట్స్ నెం.181/1973 గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ నేను నల్లగొండ టౌన్‌లోని ఫ్లై ఓవర్ నుండి ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర।।8897997220.

NLG-

WANTED

★త్రివేణి హాంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327724-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రసిద్ధులందించే ముందు తగిన ఉపకి పూర్తిగా విచారించండి లోపాలనందించగా పాఠకులకు సూచించవచ్చుగాక. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలుగాణా" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
సర్లగొండ: 9182777626 | సర్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
పలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777630
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరి: 9182777630

విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

● అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక

మోతె : రాఘవపురంలో విత్తన దుకాణంలో విత్తనాలు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

మోతె, మే 31 : దుకాణదారులు ఎరువులు, విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా, నకిలీ విత్తనాలు అమ్మినా చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని రాఘవాపురం వద్ద గల శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు రసీదులు తప్పక ఇవ్వాలని, అలాగే సూచిక బోర్డులో నిల్వల వివరాలు ఉంచాలన్నారు. ఎరువులు, విత్తనాల కొనుగోళ్లలో రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చూడాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం తుమ్మలపల్లి, మండల కేంద్రంలో గల పాఠశాలలో అమ్మ ఆదర్శ పనులను, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డును పరిశీలించారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఎంపీఓ హరి సింగ్, ఎస్ఐ యాదవేంద్రరెడ్డి, ఏఓ అరుణ, ఆర్ఐ అజయ్ పాల్గొన్నారు.

చింతలపాలెం : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి నాగయ్య అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలాలకు చెందిన విత్తనాలు, ఎరువుల దుకాణాల విక్రయాలు జరిపే డీలర్లు, నర్సరీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో మండల ఉద్యాన శాఖ అధికారి అనిత, ఎస్ఐలు సైదిరెడ్డి, పరమేశ్, ఏఈఓలు రియాజ్, సంధ్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ వేణు మాధవరావు హెచ్చరించారు. ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. విత్తనాలు అమ్మే రైతులకు ఖచ్చితంగా రశీదులు ఇవ్వాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమ్మితే దుకాణాలు సీజ్ చేస్తామన్నారు. విత్తనాల అమ్మకాలకు సంబంధించిన బిల్లులను తప్పకుండా రాయాలని, రోజు వారిగా రైతులకు విక్రయించే వాటి వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ వినోద్‌కుమార్, ఏఎస్ఐ శంకర్‌నాయక్, ఏఈఓ శైలజ పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే దుకాణదారులపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ హెచ్చరించారు. పట్టణంలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయాధికారుల ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను తనిఖీలు చేసి రికార్డులను పరిశీలించారు. దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి పాలెం రజని పాల్గొన్నారు.

నాగారం : నకిలీ విత్తనాలు, ఎరువులు రైతులకు అమ్మితే దుకాణదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నాగారం సర్కిల్ సీఐ రఘువీరారెడ్డి హెచ్చరించారు. ఏఓ గణేశ్‌తో కలిసి మండలంలోని ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి, ఏఈఓలు రమ్యతేజ, సాయిరాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విత్తన దుకాణాల్లో తనిఖీలు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాల్లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. డీలర్లు తప్పనిసరిగా షాపుల ముందు స్టాక్ బోర్డు, ధరల పట్టిక రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ సుధా, ఏఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

నూతనకల్ : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఏఓ మురళీ తెలిపారు. మండలంలోని దిర్శనపల్లి క్రాస్‌రోడ్ వద్ద ఎరువులు, విత్తనాల దుకాణంలో ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ఆయన వెంట ఏఈఓ జానయ్య ఉన్నారు.

అర్వపల్లి : రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే విక్రయించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్‌రెడ్డి దుకాణదారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఏఓ శశిధర్‌రెడ్డి ఉన్నారు.

హుజూర్‌నగర్ : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ నాగార్జునరెడ్డి, ఎస్ఐ ముత్తయ్య, ఏఓ స్వర్ణ అన్నారు. బృందాలుగా ఏర్పడి హుజూర్‌నగర్ తోపాటు మండలంలోని పలు విత్తనాల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు.

మేళ్లచెర్వు : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హుజూర్‌నగర్ ఏడీఏ సంధ్యారాణి దుకాణదారులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో కలిసి ఆమె తనిఖీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ జ్యోతి, ఎస్ఐ పరమేశ్ పాల్గొన్నారు.

విష సర్పం బారి నుంచి కాపాడాలంటూ ఆందోళన

పాడుబడ్డ ఇంటి ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

బొడ్రాయిబజార్, మే 31 : జిల్లా కేంద్రంలోని 20వ వార్డు జమ్మిగడ్డలో ఓ పాడుబడ్డ ఇంటిలో ఉంటున్న విష సర్పం కాలనీ వాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నది. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ శుక్రవారం కాలనీవాసులు సర్పం ఉంటున్న ఇంటి ముందు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. పక్కనే పోస్టాఫీసు ఉండడం వల్ల అక్కడకు జనసంచారం ఎక్కువగా ఉంటుందన్నారు. దివ్యాంగులు, ముసలివాళ్లు వస్తుంటారని ఆ పాము ఎవరిని ఎప్పుడు కాటు వేస్తుందోనని భయాందోళన వ్యక్తం చేశారు.

సబ్సిడీపై జీలుగు విత్తనాలు

జీలుగు విత్తనాల పంపిణీని ప్రారంభిస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్

మేళ్లచెర్వు, మే 31 : వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. విత్తనాల పంపిణీని శుక్రవారం మండల కేంద్రంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. విత్తనాలు కావాల్సిన వారు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్‌తో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ గీతాన్ని కీరవాణితో చేస్తే అడ్డుకుంటాం

● ఓయూ జేఏసీ నాయకులు

హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

బొడ్రాయిబజార్, మే 31 : జయ జయహే తెలంగాణ గీతాన్ని సంగీత దర్శకుడు కీరవాణి చేస్తే కచ్చితంగా అడ్డుకుని తీరుతామని ఓయూ జేఏసీ నాయకులు, సూర్యాపేటకు చెందిన బొల్క వెంకట్ యాదవ్, నగేశ్ హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్ గన్‌పార్క్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఎంతో మంది ప్రాణ త్యాగాలతో తెలంగాణ వచ్చిందని తెలంగాణ కళాకారులు, తెలంగాణ మ్యూజిక్ డైరెక్టర్లు ఎంతోమంది ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ కవులను, కళాకారులను అవమానించేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నట్లు మండిపడ్డారు. తెలంగాణ ఆత్మ గౌరవాన్ని మట్టిలో తొక్కుతూ ఆంధ్ర నాయకుల చెప్పులు మోసే నాయకుల చేతిలో మళ్లీ మోసపోవడానికి ఇక్కడి ప్రజానీకం సిద్ధంగా లేదన్నారు. కార్యక్రమంలో వీరేశ్, మస్కాపురం ప్రవీణ్, సందీప్, దిలీప్‌రాజు పాల్గొన్నారు.

మహిళా డాక్టర్ ఫిర్యాదుపై డీఎంహెచ్ఓ వివరణ

సూర్యాపేట టౌన్, మే 31 : జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని మహిళా డాక్టర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ విషయమై డీఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలంను వివరణ కోరగా మే నెల 25న ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో మానసిక వైద్య నిపుణురాలిగా పని చేస్తున్న మహిళ డాక్టర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. దాంతో ఫిర్యాదును లైంగిక వేధింపుల చట్ట సమీక్ష కమిటీకి నివేదించి రిపోర్టు కోరినట్లుగా తెలిపారు. ఇప్పటి వరకు అధికారికంగా సమాచారం కార్యాలయానికి అందలేదని ఫిర్యాదుపై కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటర్నల్ ఫిర్యాదు కమిటీ లైంగిక వేధింపుల నివారణ నిషేధ చట్టం ద్వారా విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. సెలవుల్లో ఉన్నట్లుగా సమాచారం.

'సైన్స్ టీచర్లతో సైన్స్ మాత్రమే చెప్పించాలి'

సూర్యాపేట అర్బన్, మే 31 : సైన్స్ ఉపాధ్యాయులను సైన్స్ బోధించేందుకు మాత్రమే పరిమితం చేయాలని ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ జిల్లా అధ్యక్షుడు రామలింగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 6, 7 తరగతులకు సంబంధించిన గణితంను భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు బోధించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సమంజసం కాదని తెలిపారు. ఆ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర్వులను మార్చని పక్షంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు.

వివాహిత ఆత్మహత్య

గరిడేపల్లి, మే 31 : వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామంలో గురువారం జరిగింది. భర్త వేధింపులే ఇందుకు కారణంగా సమాచారం. ఎస్ఐ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మహమ్మద్ బాబా తన భార్య ఫర్జానా (26)ను కొంతకాలంగా శారీరకంగా, మానసికంగా వేధిస్తుండడంతో వేధింపులు తాళలేక గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలి తల్లి సయ్యద్ సైదాబీ ఫిర్యాదు మేరకు బాబాపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. తెలిపారు. ఫర్జానాకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

దిర్శించర్ల ఊర చెరువు సర్వే పనులు ప్రారంభం

దిర్శించర్ల ఊర చెరువు సర్వే చేపడుతున్న రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

నేరేడుచర్ల, మే 31 : మండలంలోని దిర్శించర్ల గ్రామంలో గల ఊర చెరువు సర్వేను శుక్రవారం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చేపట్టారు. ఇటీవల నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన దిర్శించర్ల ఊరు చెరువు కబ్జా కథనానికి స్పందించిన అధికారులు సర్వే చేపట్టారు. 52 సర్వే నంబర్‌లోని చెరువు శిఖం భూమిని సమీప రైతులు ప్రతి ఏటా కొద్దికొద్దిగా ఆక్రమించుకుంటూ వస్తున్నారు. 111.26 ఎకరాల శిఖం ఉండాలి. కానీ ప్రస్తుతానికి 50 ఎకరాలు కూడా లేకుండా పోయింది. ఎట్టకేలకు స్పందించిన అధికారులు మట్టిపోసి ఆక్రమించుకుంటున్న పొలాలను సర్వే చేశారు. అసలు ఇది చెరువు శిఖమా లేకా పట్టా పాస్ పుస్తకంలో నమోదై ఉన్నదా అనే విషయంను రికార్డులు పరిశీలించి పూర్తి నివేదికను సిద్ధం చేయడంతో పాటు చెరువు సరిహద్దులను గుర్తించి రాళ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పొలంలో మట్టి పోసిన రైతులు చెరువును ఆక్రమించుకున్నట్లు తేలితే వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డీఈ అమరేందర్‌రెడ్డి, ఏఈ సతీశ్, ఆర్ఐ నర్సయ్య, సర్వేయర్ గాయత్రి, నీటి పారుదల శాఖ సిబ్బంది రాము, వినోద్, మోహినుద్దీన్, నాగేశ్వర్‌రావు, అంబేద్కర్, మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘం చైర్మన్ నాగరాజు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్‌ను తొలగించాలి

● లుంబాతండా సమభావన సంఘం సభ్యుల ఆందోళన

ఎంపీడీఓ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న సంఘం సభ్యులు

గరిడేపల్లి, మే 31 : మండలంలోని లుంబాతండాలో గల మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో తండాలోని జైశ్రీరామ్ సమభావన సంఘం సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌గా సమభావన సంఘం లీడర్‌ను నియమించాల్సి ఉండగా గతంలో సంఘంలో సభ్యురాలిగా ఉన్న వ్యక్తిని అధికారులు నియమించడం సరికాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నియమించిన వ్యక్తిని తొలగించి సంఘం లీడర్‌ను చైర్మన్‌గా నియమించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సంఘ సభ్యురాలిని నియమించిన సంబంధిత అధికారులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో జై శ్రీరామ్ సంఘం అధ్యక్షురాలు గుగులోతు జ్యోతి, ఉపాధ్యక్షురాలు అమ్మి, సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

కోదాడ రూరల్, మే 31 : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన కోదాడ పట్టణంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ బస్టాండ్‌లో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండడం చూసిన తోటి ప్రయాణికులు 108కు సమాచారం అందించారు. వారు వచ్చి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చూరీకి తరలించారు. మృతుడు నలుపురంగు టీషర్ట్ ధరించి ఉన్నాడు. వయస్సు 30 నుంచి 40 ఏండ్ల మధ్య ఉండొచ్చని భావిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి : ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ టౌన్ : బడి బాట సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కోదాడ టౌన్, మే 31 : విద్యా సంవత్సరం ఈ నెల 2 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోదాడ ఆర్డీఓ సీహెచ్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల నిర్వహణ, బడిబాటపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 7 వరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 3 నుంచి 19 వరకు బడి బాటలో రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖ, శిశు సంక్షేమ, విద్యా శాఖతో సమన్వయపై భాగస్వాములు కావాలన్నారు. బడి అందరి బాధ్యత అని, అమ్మ ఆదర్శ కమిటీలు పాఠశాల బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీంషరీఫ్, తాసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ, సీఐ రాము, మెప్మా పీడీ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యావేత్తలు, కార్యదర్శులు, అంగన్‌వాడీలతో కలిసి సమన్వయంతో పని చేయాలని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. మండల కేంద్రంలో పలు శాఖల అధికారులతో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. 0–14 సంవత్సరాల పిల్లలను గుర్తించి అంగన్‌వాడీ, బడిలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు బానాల శ్రీనివాస్, అజయ్‌నాయక్, కిరణ్‌కుమార్, కృష్ణ సందీప్, అంజయ్య, వివిధ పాఠశాలల హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, చైర్మన్లు పాల్గొన్నారు.

బడి బాటను విజయవంతం చేయాలి

చివ్వెంల : బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తాసీల్దార్ కృష్ణయ్య కోరారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోశ్‌కుమార్, ఎంఈఓ గోపాల్‌రావు, మండల వైద్యాధికారి భవాని, ఏపీఎం రాంబాబు, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండల పరిషత్ కార్యాలయంలో బడి బాటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ శాంతయ్య రోజువారీ కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లాజర్, తాసీల్దార్ సుధ